


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 25 జులై 2025 పేజీ 07


## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

# అందించే దిశగా చర్యలు



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, రోగులకు అందించే చికిత్సలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్షించారు.

మిగితా...2లో

## ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద

# పి.వి.టి.జి.ల అభివృద్ధికి చర్యలు

**- కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల కార్యదర్శి**

ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి.ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల కార్యదర్శి



అన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం, అదీ కర్మ యోగి పథకం అమలుపై గురువారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ తో సమీక్ష నిర్వహించారు.

( మిగితా...2లో )

## శివ సాగర్ ప్రాజెక్ట్, పులిమడుగు బ్రిడ్జి, ముత్నూరులోని కల్వర్టులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ : అతి భారీ వర్షాలు కురిస్తే ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని , భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని,



ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆన్నారు.కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారి విఠల్, డిప్యూటి ఇంజనీర్ వినోద్, ఏఈ.లు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నీళ్లను ఆంధ్రకు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి

**- గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు.**

**- బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్.**



కాసిపేట, జూలై 24, సూర్య మేజర్ న్యూస్:

కాసిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలతో పాటు పలు కళాశాలలో తిరిగి బనకచర్ల ప్రాజెక్ట్ అక్రమాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బడికల శ్రావణ్ మాట్లాడుతూ చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్న రేవంత్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని. బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకొని తీరుతామని, ఆంధ్ర ప్రభుత్వం ఆక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణ రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని మరియు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న వైఖరిని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వివరించడం జరిగింది.పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఆంధ్ర ప్రదేశ్ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్ట్ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు

(మిగితా..2లో )

# కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ ఎమ్మెల్యే

ఆదిలాబాద్,జూలై 24 సూర్య మేజర్ న్యూస్ :



కేంద్ర పెట్రోలియం, సహజవాయువు విభాగ మంత్రి హారదీప్ సింగ్,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లను ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు గురువారం ఢిల్లీలో కలిశారు.ఇంటింటికి సహజవాయువు గ్యాస్ పైపు లైన్ ఏర్పాటు,ద్విచక్ర వాహనాలలోనూ సహజవాయు,విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు నెలకొల్పాలని కోరారు. అదేవిధంగా ఆర్మూర్..నిర్మల్ రైల్ మార్గానికి సర్వే పూర్తి చేయించి నిధులు విడుదల చేయాలన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న వంతెనలకు పూర్తి నిధులు కేటాయించాలని విన్నవించారు. ఆయా సమస్య లపై మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎంపీ, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. వీరితోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ముస్తాపూర్ అశోక్‌లు ఉన్నారు.

## మీడియా వాస్తవాలను వెలువరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**



బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:

ప్రింట్,ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగపరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సూర్య

శుక్రవారం 25 జులై 2025

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

అనంతరం మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు పట్టికలను పరిశీలించి పాఠశాలలో వంటశాల అవసరం తెలుసుకొని మంజూరు చేయాలని తెలిపారు. 10వ తరగతి 2 బ్యాచ్ల విద్యార్థులకు స్వయంగా పాఠాలు నేర్పించి వారి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మౌళిక సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమున్న మూత్రశాలలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేవాపూర్లోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి భోజనశాలను సందర్శించి పద్ధతి ప్రకారంగా విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఆర్.ఓ. ప్లాంట్ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. మల్కపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, అధికారులకు పలు సూచనలు చేశారు. రేకులగూడ ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి వ్యవస్థ, ఇంకుడు గుంత ఏర్పాటు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గ్రామంలోని బావిని పరిశీలించి బావికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి చుట్టూ ఫెన్సింగ్తో ఎవరు లోనికి రాకుండా పైన కప్పు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్, ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి నీరటి రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్టర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద
## పి.వి.టి.జి.ల అభివృద్ధికి చర్యలు
### - కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల కార్యదర్శి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కేంద్ర కార్యదర్శి మాట్లాడుతూ అదీ కర్మయోగి పథకంపై గిరిజనులలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, మహిళా సంఘాల సభ్యులు, గ్రామైక్య సంఘ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, స్వచ్ఛంద సంస్థలతో ఆదివాసీ గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద పి.వి.టి.జి. గ్రామాలలో సేవలు కల్పించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద పి.వి.టి.జి. గ్రామాలలో 23 కమ్యూనిటీ మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని, పి.వి.టి.జి. కుటుంబాలకు ఇండ్లను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పి.వి.టి.జి. గిరిజన గ్రామాలలో 8 రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, 4 వసతి గృహాల పనులు కొనసాగుతున్నాయని, ప్రతి ఇంటికి సిద్ధమైన త్రాగునీరు, ఇంటింటికి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.పి.వి.టి.జి. గ్రామాలలో 10 మొబైల్ యూనిట్ల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 33 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పి.వి.టి.జి. గ్రామంలో మొబైల్ సేవలు అంటే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేష రావు, హౌసింగ్ పి.డి. వేణు గోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డా కూలీల సమస్యలను పరిష్కరించాలి
### - పెండింగ్ లో ఉన్న బెనిఫిట్స్ వెంటనే వచ్చేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి.- ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్.

బెల్లంపల్లి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డెత్, మ్యారేజ్, డీలవరీ, ఫైల్ మీద ప్రభుత్వం నుంచిరావాల్సిన డబ్బులు అంధకా రెక్కడితే గాని డొక్కాడని నిరు పేదలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అదేవిధంగా లేబర్ కార్డుల వల్ల కూలి పనిచేసుకొనే వారికి ఎన్నో బెనిఫిట్స్ వున్నాయని ఆ యొక్క బెనిఫిట్స్ కోసం ఏరోజు కూడ అవగాహన సదస్సులు నిర్వహించడం లేదని అవగాహన సదస్సులు నిర్వహించి లేబర్ కార్డుల వల్ల వచ్చే లాభాలను ప్రజలకు తెలియజేశాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంటనే లేబర్ కార్డు మీద అవగాహన సదస్సులు, అదే విధంగా అడ్డాకూలీలకు వచ్చే బెనిఫిట్స్ ను వచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంసిపిఐయు పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

సిరికొండ ,సూర్య మేజర్ న్యూస్..

బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు ఖానాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అదేశాలు మేరకు మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద గురువారం పార్టీ నాయకులు కార్యకర్తలు అధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒక్కరికీ ఒకరు తినుపిచారు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ పార్టీ సీనియర్ నాయకులు పెంటన్న మాట్లాడుతున్న పది సంవత్సరాల కాలంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కాలక్రమాలను ప్రవేశ పెట్టిన మంత్రిగా పేరు పొందారని అన్నారు తెలంగాణ లో పెట్టు బడులు తేవడానికి ఎంతో కృషి చేశారని యువతకు ఐటీ రంగంలో ఉద్యోగం కల్పనకు తపన పడ్డన్న నాయకుడు కేటీఆర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్యకాంతం ,రోహిదాస్, విజయ్ కుమార్, చందు, లతీఫ్, సునీల్ కుమార్, లక్ష్మణ్ , బియ్యాల మల్లేష్, లక్ష్మణ్, రాజు, గణేష్, లక్ష్మన్న, సంతోష్, గంగన్న, ప్రకాష్ , మాల్లా రెడ్డి, నరేష్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న తదతరులు పాల్గొన్నారు.

## పక్క ఇళ్ళను నిర్మించాలని కలెక్టర్ కు వినతిపత్రం



కెరమెరి, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని బోరిలాల్ గూడా గ్రామపంచాయతీ పరిధిలోని కొలంగుడాలోని కొలం గిరిజనులకు ఐటీడీఏ ప్రత్యేక నిధుల ద్వారా పక్కా ఇండ్లను అందరికీ నిర్మించాలి. జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం సమర్పించారు రెండేళ్ల క్రితం 5 కుటుంబాలకు మాత్రమే ఇళ్లను నిర్మించి ఇచ్చినారు. 13 కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి చొరవ తీసుకొని అందరికీ ఐటీడీఏ ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టుటకు చొరవ తీసుకోవాలని కలెక్టర్ కలిసి విన్నవించారు ఐటిడిఎ పీవో ఉట్నూరు నివేదిక పంపిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## నేరాల నియంత్రణకే వాంకిడిలో కార్డెన్ సెర్చ్..సీఐ సత్యనారాయణ

వాంకిడి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్

నేరాలను నియంత్రించేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పీ చిత్త రంజన్ ఆదేశాల మేరకు వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటా తనిఖీలు నిర్వహించగా, ధ్రువపత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని మరో 4 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రానున్న రోజుల్లో ఇంకా విస్తృతంగా తనిఖీలు కొనసాగించి, నేరాలను కట్టడి చేయనున్నట్లు సీఐ తెలిపారు.ఈ కార్డెన్ సెర్చ్లో వాంకిడి ఎస్ఐ ప్రశాంత్, ఆసిఫాబాద్ ఎస్ఐలు కొమురయ్య, శ్యాంరావుతో పాటు 25 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర నీళ్లను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి
### - గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు.
### - బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్.

మొదటి పేజీ తరువాయి...

ఒత్తుత్తు ఈనాడు తెలంగాణ రాష్ట్ర నీళ్లను ఆంధ్రకు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గం. ఇంత వరకు స్కాలర్షిప్లు ఇవ్వలేదు. విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు. మరియు అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కోరారు.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే 15 వేలు, డిగ్రీ పాస్ అయితే 25 వేలు , పీజీ పాస్ అయితే లక్ష, ఏం ఫీల్, పిహెచ్డి పూర్తిచేస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాం అని చెప్పి ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండి పడ్డారు.తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రానున్న రోజుల్లో టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ వి తరుపున విద్యార్థులతో కలిసి రేవంత్ ప్రభుత్వాన్ని ముట్టడిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మారం మహేందర్ యాదవ్,ఉప సర్పంచ్ బాపు,మండల అధ్యక్షులు సత్యం,అనిల్,అజయ్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు అడెపు అరుణ్, సుమంత్,నరేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

కాసిపేట, జూలై 24, సూర్య మేజర్ న్యూస్

కాసిపేట మండలంలోని దేవాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో దేవాపూర్ బిఆర్ఎస్ నాయకులు దండవేణి చందు, కైలాష్, గోనె రవి, అనంతరావు రెహమాన్, హైదర్ ఖాన్, పంబాల సంజీవ్, వేటేల్లి నరేష్, శ్రీనివాస్, రాజేష్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం అందించాలి - జిల్లా కలెక్టర్

రెబ్బెన, జులై 24, సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం వంకులం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం



తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మండలంలోని కైర్ గాం గ్రామంలో గల పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో జ్వర పీడితులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా నెలలు నిండిన గర్భిణులను సుఖ ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో ఆశ కార్యకర్తలతో కలిసి పర్యటించి ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఆర్సీ మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశం మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్

కాగజ్నగర్, జులై 24, సూర్య మేజర్ న్యూస్:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ నేతృత్వంలో మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశం కాగజ్ నగర్ గురువారం నిర్వహించబడింది. ఈ



సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాడి దేవాజీ, అనురాధా బాయి, ప్రమీలా, వెంకట్, రాజయ్య, చంద్రశేఖర్ మరియు మండల రిసోర్స్ పర్సన్లు, మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా పలు అంశాలపై చర్చ జరగింది. ప్రతిఒక్క పాఠశాలలో లైబ్రరీ నిర్వహణ, విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలు నిర్మించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచనలు ఇవ్వబడ్డాయి. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసీ) పై సమీక్ష: ప్రతి పాఠశాల స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ అమలు పరిస్థితిని సమీక్షించి, పిల్లలలో ప్రాథమిక నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు అందించబడ్డాయి. మండల విద్యాధికారి ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. నాణ్యతబద్ధమైన విద్యా కార్యక్రమాల అమలుపై పటిష్టంగా పనిచేయాలని ఎంఈఓ సూచించారు.

## ఏక్ పేడ్ మా కే నామ్ సర్టిఫికెట్ల ప్రధానం

ఖానాపూర్ రూరల్ జూలై 24 సూర్య మేజర్ న్యూస్

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ నందు విద్యార్థిని విద్యార్థులకు ఏక్ పేడ్ మా కే నామ్



సర్టిఫికెట్లను ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ ప్రధానం చేసినారు. తల్లితో కలిసి నాటిన మొక్కల ఫోటోను ఏక్ పేడ్ మా కే నామ్ 2.0 కార్యక్రమానికి పాఠశాల లాగిన్ ద్వారా పంపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపినారు. ప్రతి ఒక్కరు అమ్మతో కలిసి మొక్కలు నాటిన ఫోటోలను ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమానికి పంపి, వారు ఇచ్చే విలువైన సర్టిఫికెట్లను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, రాపర్తి కిషన్ ప్రసాద్ లు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఏ హరీష్ బాబు

కౌటాల 24 జులై సూర్య మేజర్ న్యూస్

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాలను సద్వినియోగం చేసుకోండి - లబ్ధిదారులకు సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పిలుపు మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం 49 మందికి కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు గారు పిలుపునిచ్చారు. నిన్న తలోడి గ్రామానికి చెందిన చాప్లే ఎమ్మాజీ పిడుగుపాటుకు గురై మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, వర్షాలు అధికంగా కురుస్తున్నందున పిడుగులు పడే అవకాశం ఉందని కావున వీలైనంత వరకు ఇండ్లలోనే ఉండాలని చెట్ల కింద ఉండరాదని రైతులకు సూచించారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఏ సమస్య ఉన్న తనకు కానీ, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ నారాయణ, భాజపా జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, పులిబోగే బండురావు, కుంచాల సత్తయ్య, అశోక్, కుమార స్వామి, దుర్గం విజయ్, సాయి పాల్గొన్నవారు.



## విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి-విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నిర్మల్ ప్రతినిధి జూలై 24, సూర్య మేజర్ న్యూస్

జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ఈరోజు సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న కాంప్లెక్స్ సమావేశాలకు హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలలో ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి సామర్థ్యాలు విద్యార్థుల్లో మెరుగుపరచబడాలని, అందుకు తగిన విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అన్ని పాఠశాలలలో గ్రంథాలయాలను చక్కగా వినియోగించుకోవాలని, అందుకు కమిటీలు



ఏర్పాటు చేసి, సరైన రిజిస్టర్ లను ఉపయోగించి, విద్యార్థులకు పుస్తకాలు అందించి విద్యార్థులలో పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలన్నారు. పాఠశాలలో నిర్వహించిన అన్ని అంశాలను ఆన్లైన్లో నమోదు చేసి, రిపోర్ట్ లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా తరచుగా రిపోర్టులు ఆధారంగా ప్రధానోపాధ్యాయులచే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పొక్సో చట్టం గురించి విద్యార్థులలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని అంశాలను ఆన్లైన్ చేయడంలో అశ్రద్ధ వహించకుండా వెంట వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేసి జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.మహేందర్, బీరవెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.సాయన్న, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త జి.లింబాద్రి మరియు విద్యార్థులు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులు

నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్

జిల్లా కేంద్రం కొండాపూర్ వద్ద గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ



నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. హ్యాపీ బర్త్డే కేటీఆర్ అంటూ నినాదాలు చేసారు. అనంతరం స్థానిక ప్రసూతి ఆసుపత్రిలోని గర్భిణీలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగోండ రాము, జాగృతి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ చారి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ రిజ్వాన్ ఖాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## .శ్రావణ మాసం లో భద్రహనుమాన్, గృష్ణేశ్వర్ యాత్రకు ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి స్పెషల్ బస్సు సౌకర్యం

నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్

ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి మహారాష్ట్ర లో గల పడుకుని ఉండే హనుమాన్ మందిర్ శ్రావణ మాసంలో దర్శించుకుంటే ఎంతో పవిత్రమని పురాణాలు చెపుతాయని ఆ మందిర్ మహారాష్ట్ర లో ఔరంగాబద్ దగ్గరలో గల భద్రహనుమాన్ కు మరియు పురాణాల ప్రకారం చివరి 12 వ గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగం దర్శనం చేసుకోవడానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పందరి తెలిపారు. ఈ యాత్రకు ఒకరికను రాను అప్ అండ్ డౌన్ 2000/- రూ!!లు మాత్రమే ఛార్జి ఉంటుందని 2 రోజుల ప్రయాణమే అని తెలిపారు.వెళ్ళవలసిన వారు 9959226003, 8328021517 ను సంప్రదించాలని ఆయన తెలిపారు. శ్రావణ మాసంలో ప్రముఖ దైవ క్షేత్రలకు యాత్రలకు వెళ్లువారు పైన తెలుపబడిన నంబర్లకు ఫోన్ చేయవలసిందిగా డిపోమేనేజర్ తెలిపారు.



